# ఆకలిమంటలు

కర్రా సంజీవరావు

నెలతిరిగింది. అటునలభై గాక, యిటుయాభై కాక, 45-4-9 (నలభైఐదు రూపాయిల, నాల్గణాల, తొమ్మిదిపైసలుమాత్రమే) నెలవుపెట్టిందానికి కొంత డబ్బు దిగమ్రింగి. చేతులో పెట్టేసరికి, మా ఆఫీసరు గార్కి ఉసూరుమంది. ఇంత మహాభాగ్యానికి నాలుగు బుక్కల్లో సంతకాలు, తొందరగా కేష్ చెల్లించేందుకు గుమాస్తాలకు లంచాలుకట్టి ఆ నాలుగురాళ్లు రాబట్టుకునేసరికి తలప్రాణంతోకకి దిగింది. ఇంతటితో ఆగిపోయిందీ? పండుగమామూళ్లు చెల్లించని పాత బాకీకి దావాపడేస్తానని బెదిరిస్తూన్న మార్వాడీకి, బట్టలుఖాతా, కాఫీహోటలుబాకీ, నౌకర్లజీతాలు, యివన్నీపోగా, నేను, నాభార్యా నాపిల్లడు, యీ అల్పజీవాల్ని ఏక్షణాన్నయినా కళ్లుమూసుకోకుండా పోషించేందుకు బొటాబొటి సరిపడుతుంది.

ఇంట్లోని దృశ్యంచూచేసరికి కళ్లు జిగేలుమన్నాయి. రాధ (నాభార్యఅంటారు) రంగురంగుల చీరతో రతీదేవిలా తయారయికూచుంది.

"ఎక్కడికీ ప్రయాణం"

"అబ్బే, ఎక్కడికీలేదు. నేను బాగా అలంకరించుకుని కూచుంటే మీకు ఆనందం కదూ" ఎన్నడూలేనిది యివాళ ముస్తాబయి, రోజూ నేచెప్తున్నదిచెప్తున్నట్లు మాట్లాడుతుంది.

"ఆహా! పతిమాటనుమీరని పతివ్రతవన్న మాట" నవ్వింది. ఆనవ్వులో నవరత్నాలురాలాయి.

"కాదండీ, యీరోజు జీతాలిచ్చేదినంకదా సినిమాకి ......

ఓహో! అదాసంగతి. అమ్మదొంగా అప్పుడే పసికట్టింది. ఈనాలుగురాళ్ల జీవితానికి సినిమాలు కూడానా "లేదులే! మాటిమాటికి సినిమాలకువెడితే యీసంసారం ఎలానడపగలం? ఆడదంటే గుట్టుగా, అదనుగా, పొందికగా, అనువుచనువుగా ఉండాలి గాని యిల్లాంటి వృధాఖర్చులుపెడితే నెలముందే యీ నాల్గురాళ్లు కాస్తా అయిపోతవి, ఇహ, యీ ఘటాల్ని సాగించేదెలా చెప్పు" అన్నా ఆవిణ్ణి కన్విన్స్ చెయ్యాలని. "ఆ! అవునులెండి, కిళ్లీలు, సిగరెట్లు, కాఫీలువల్ల చాలా లాభాలు వున్నయి"

ఘట్టచిక్కవచ్చింది. చెప్పేదానికి చేసేదానికి అంతతేడావుంది. ముఖం ఎడంగాత్రిప్పింది. తెల్లటి చెక్కిళ్లమీద ముత్యాలుమెరిసాయి. పాపం, ఆశ పడింది, నామనస్సుపట్టకన్నా" పోనితే, మా ఆఫీసరుగారు, భార్యాధీనంలోనివాడుట. నీవెళ్లి నాజీతం గురించి ఓమాత్ర వెయ్యరాదు ఆమెకి. అట్లయితే నెలపొడుగునా సినిమాలకివెళ్తుండవచ్చు"

"అంతే, మీ మొగాళ్లు సాహసం, ప్రతిదానికి ఆడవాళ్లని వెనకేసుగుంటూ వెళ్లటం"

ఈమాటతో. ఉన్నకాస్త ఆంధ్రపౌరుషం చచ్చి వూరుకుంది. బయట ఆఫీసర్లకి అడమైనచాకిరీ. ఇంట్లో పెళ్లాంమీద దమాయింపు, అంతకన్నా మనకి చేతయిందేవిటి? చేతిలోపత్రిక [illegible]న్నా ఒకపేజీ మీద పెద్దఅక్షరాలతో 'కలకత్తాచావులు' అనివుంది.

"రాధా, యిలా చూడు" నెమ్మదిగాపిలిచాను. దగ్గిరిగావచ్చింది. చూసింది, నిశ్చేష్టురాలైంది. అబ్బ ఎంతమంది! ఎన్నిశవాలు! ఎన్ని ఎముకలగూళ్లు, స్వతంత్రప్రపంచంలో, నేటి నవనాగరికతా ప్రపంచంలో ఇంత ఉత్కృష్టదశలోకూడా, దేశంలో

ఆకలితో చనిపోతున్నారు. చిత్రాలే హృదయాన్ని ద్రవించివేస్తున్నవే, ప్రత్యక్షంగా, కోటిమానవుల్ని ఆకలిమంటలు దహించివేస్తుంటే, ఎలాచూడనబ్బా! "టంగ్ టంగ్"మని అరు కొట్టింది గోడమీద గడియారం.

"సినిమాకి టైమయింది వెళ్లిరా" అంటూ ఓనోటు అందిచ్చాను. ఒకవిధమయిన మార్పుకలిగింది. ఇదివరకు చిట్లించిన మొహంకాస్తా వికసించింది సినిమాకు వెళ్లడమంటే ఎంతసరదా.

"ఊహు, నేవెళ్లను"

"ఇందాక తమాషాగాఅన్నా, ఫరవాలేవెళ్లు, నీఆనందం నాదికాదా" అడదానికి అనువిస్తే మరీ మురిపిస్తుంది.

"అదికాదండీ, జట్కాఖర్చులు, సినిమా ఖర్చులుకలిసి అర్థమం రెండురూపాయిలు అవుతుంది. ఈడబ్బు యింకోవిధంగా, మంచిగా, ఖర్చుపెడదాం" అంది. ఏమిత్యాగం. ఎంతసహనశక్తి.

"నీవు నిజంగా పతివ్రతవ్ సుమా" అని సాకమెండ్.

* * *

మర్నాడు, యీ అల్పజీవానికి తోచినంత సొమ్ము, బియ్యం "బెంగాలుక్షామనిధికి" యిచ్చాను, దీనివల్లకలిగేలాభం అంటారా? అది వేరేసంగతి.

ఒకే మాత్రతో ఒకే గంటలో గుణం ?

**నెర్వటా**

ముసలివారికి సంజీవి!

చిన్నతనపు దురభ్యాసములవల్లను, సుఖరోగములవల్లను, ఇంద్రియము నీరై మూత్రములోను, స్వప్నమందును, స్త్రీ ప్రసంగమందును, శుక్లనష్టమగుచున్నచో నిల్పి, యెంత ముసలివారికైన శాశ్వతమైన పటుత్వమిచ్చును. కాళ్లపీకు, నడుము నొప్పి, షండత్వము రూపుమాపి సంసారసుఖ మనుభవింపజేయును.

వెల రూ. 2-8-0 (వి. పి. చార్జి ప్రత్యేకం) ఒక రూపాయి పంపిన సాంపిలు పంపబడును.

## రతిరత్న తైలం

నపుంసకులకును, జననేంద్రియ పటుత్వము పోగొట్టుకున్నవారికిని యీతైలము శక్తి నిచ్చును. వెల రూ. 2—0—0.

మెడికల్ ప్రాడక్ట్సు నెం. 16, షన్ముగరాయన్ వీధి, చాకలపేట :: మద్రాసు.